నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 30, జులై 2024

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం




## ఇన్ఫినిక్స్‌కు ఎస్బిఐటీ విద్యార్థుల ఎంపిక



ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ : విద్యార్థులు ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని కలిగి ఉండాలని ఏస్బిఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ అయిన ఇన్ఫినిక్స్లు కు తమ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థినులు మనీషా యాదవ్, రమ్య శ్రీ ఎంపికవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగం కేవలం భద్రతను మాత్రమే కాకుండా బాధ్యతని కలిగిస్తుందని వారు ఈ సందర్భం గా తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన ఈ నియామక పరీక్షలలో వివిధ కళాశాల విద్యార్థులు హాజరయ్యారని, నాలుగు దశలలో నిర్వహించిన పరీక్షలలో తమ విద్యార్థులు ప్రతిభను కనబరిచారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా।। జి.ధాత్రి తెలిపారు.

2లో

# పేరుకు మాత్రం నెంబర్ వన్ డివిజన్

## అభివృద్ధిలో మాత్రం శూన్యం

- పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు
- వర్షం వస్తే చిత్తడి చిత్తడిగా బురదమయంగా రోడ్లు
- సిసి రోడ్లుసైడ్ రైల్లు నిర్మించాలని వేడుకుంటున్న ప్రజలు



ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రమైన ఖమ్మం పట్టణంలోని కార్పొరేషన్ ఒకటో డివిజన్ పేరుకు మాత్రమే నెంబర్ వన్ డివిజన్ తప్ప అభివృద్ధిలో మాత్రం శూన్యంగా దర్శనమిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని క్రైకొండాయిగూడెం ఒకటో డివిజన్లో బురదమయంగా రోడ్లు మారి రోడ్ల మీదకు ప్రజలు రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు.వర్షం వస్తే చిత్తడి చిత్తడిగా రోడ్లు మారి బురదమయంగా దర్శనమిస్తూ రోడ్లు మీద చెరువులను తలపించే విధంగా నీరు నిలిచి అధ్వానంగా మారి ప్రజల రాకపోకలకు అసౌకర్యాన్ని కల్పించే విధంగా దుస్థితి నెలకొన్నది. ఈ ప్రాంతంలో ఒకటో డివిజన్లో సిసి రోడ్లు కానీ సైడ్ రైన్లు కానీ పారిశుద్ధ్య పనులు కానీ పట్టించుకునే నాధుడు కరువయ్యాడు.

2వ పేజీలో...





## చికెన్ వ్యర్థాల గుత్తేదారుని సేవలు!

- చికెన్ వేస్ట్ (వ్యర్థాల) తరలింపుకు టెండర్లు పిలవరా ?
- కమిషనర్ ఏక పక్ష నిర్ణయంతో లక్షల్లో ఆదాయం కోల్పోయిన మున్సిపాలిటీ
- ఏంటని ప్రశ్నిస్తే కలెక్టర్ ఉత్తర్వులని సమాధానం
- కలెక్టర్ గుత్తేదారుని సేవలు బాగుంటే కొనసాగించమన్నారు- కమిషనర్

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం పురపాలక సంఘం కొత్తగూడెంలో చికెన్ వేస్ట్ (వ్యర్థాల) తరలింపునకు టెండర్లు పిలవకుండా కమిషనర్ ఏక పక్షంగా నామినేషన్ పద్ధతిలో కేటాయించడాన్ని 22 వార్డు కౌన్సిలర్ జయంతి మసూద్ ఆక్షేపించారు. పారిశ్రామిక పట్టణం కొత్తగూడెం నిధుల కొరత కారణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలంటే స్వంతంగా ఉన్న వనరులు ఉపయోగించి సమకూర్చుకోవాల్సిన మున్సిపాలిటీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలి

కొత్తగూడెం టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సూచించారు. సోమవారం కొత్తగూడెం టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పి సందర్శించి పోలీస్ స్టేషన్లో నమోదైన పలుకేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

2లో

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం



జర్నలిస్టులకి అండగా ఉంటాం : డాక్టర్ మట్ట దయానంద్

ఘనంగా సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆత్మీయ సమ్మేళనం

3లో

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం కార్యక్రమం



2లో

పల్లె పల్లె షాపుల్లో గుట్టు చప్పుడు కాకుండా

## గుట్కాల విక్రయాలు..

తెలంగాణలో రాష్ట్రంలో అమలు కానీ గుట్కా నిషేధం.?

గుట్టుగా సాగుతున్న గుట్కా దందా..విచ్చలవిడిగా అమ్మకాలు పట్టించుకోని అధికారులు

కోట్లకు పడలెత్తుతూన్న.. గుట్కా వ్యాపారస్తులు..




4లో

# ఇన్ఫినిక్స్‌కు ఎస్బిఐటీ విద్యార్థుల ఎంపిక

మొదటి పేజీ తరువాయి

ఇన్ఫినెక్స్ సంస్థలో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ ఉద్యోగానికి గాను వీరికి వార్షిక ఆదాయంగా 4.5లక్షలు అందుతుందని వారు తెలిపారు.బహుళ జాతి సంస్థలలో తమ విద్యార్థులు ఎంపిక అవడం వల్ల తమపై మరింత భాధ్యత పెరిగిందని వారు తెలిపారు. అటానమస్ మరియు న్యాక్ %ూ%ం పొందడం వల్ల తమ కళాశాలకు మరిన్ని దిగ్గజ కంపెనీలు ప్రాంగణ నియామకాలు చెప్పటే అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాఎజి. రాజ్ కుమార్ తెలిపారు. ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్ తో పాటుగా కోడింగ్ పై ప్రత్యేక శ్రద్ధను కలిగి ఉండడం వల్లనే తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పరీక్షలలో ఎంపిక అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను వారు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాఎం కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా|| జె. రవీంద్రబాబు, డా|| యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ వ్యర్థాల గుత్తేదారుని సేవలు!

మొదటి పేజీ తరువాయి



మున్సిపాలిటీ లక్షల్లో ఆదాయం కోల్పోతుందని కౌన్సిలర్ జయంతి మసూద్ ధ్వజమెత్తారు. జనసాంద్రత తక్కువగా ఉండే పాల్వంచ మున్సిపాలిటీ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.23,05,000/-ల చికెన్ వ్యర్థంపై పొందిందని, జన సాంద్రత అధికంగా ఉండే కొత్తగూడెం మున్సిపాలిటీ కేవలం రూ.2,20,000/- కు వినాయక ట్రాన్స్పోర్టర్ కేటాయించడం దారుణమన్నారు. దీని వలన కొత్తగూడెం మున్సిపాలిటీ భారీగా నష్టపోయిందని కౌన్సిల్‌కు తెలపకుండా కమిషనర్ ఇంకా ఎన్ని టెండర్లు ఆమోదించారో కౌన్సిల్‌కి తెలియచేసేందుకు వెంటనే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని మున్సిపల్ ఛైర్పర్సన్‌కు వినతిపత్రాన్ని ఇన్వార్డ్‌లో అందచేశారు. వెంటనే కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి చికెన్‌వేస్ట్ (వ్యర్థాల) తరలింపుకు బహిరంగ వేలం నిర్వహించాడానికి, అలాగే కలెక్టర్ గుత్తేదారుని సేవలు బాగుంటే కొనసాగించమన్నారన్న ఉత్తర్వులు కౌన్సిల్‌కి బహిర్గతం చేస్తూ చర్చ జరపాలన్నారు. ప్రస్తుత గుత్తేదారు వినకాయక ట్రాన్స్పోర్టర్ రద్దు చేయాలని జయంతిమసూద్ కోరారు. గుత్తేదారుని సేవలు బాగున్నాయని మున్సిపల్ కమిషనర్ ఏ ప్రమానికత ప్రకారం నిర్ణయం తీసుకున్నారని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

# ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలి



పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, టూటౌన్ సీఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పాతకమలాపురంలో చోరి

## క్లూస్ టీమ్‌తో విచారణ



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 29)మండలం పాత కమలాపురంలో ఇంటిలో చోరీ జరిగింది. పాతకమలాపురంకు చెందిన మల్లెల శ్రీనివాసరావు కొంత కాలంగా హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఇంటి ఎవరు ఉండక పోవటంతో దొంగలు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ప్రవేశించారు. ఇంట్లో విలువైన వస్తువుల కోసం ఇంట్లో వస్తువులను చిందరవందరం చేశారు. ఇంట్లో దొంగలు పడిన విషయాన్ని సోమవారం గ్రామస్తులు గమనించి ఇంటి యాజమానులకు సమాచారం ఇచ్చారు. బాధితుడు శ్రీనివాసరావు కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు పోలేదనితెలిసింది. కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం సంఘటన స్థలాన్ని సందర్శించారు. క్లూస్ టీమ్ ను రప్పించి ఇంట్లో ఫింగర్ ప్రింట్స్ సేంకరించినట్లు ఎస్సైతెలిపారు. దీనిపై విచారణ చేస్తున్న ఆయన తెలిపారు.

# పేరుకు మాత్రం నెంబర్ వన్ డివిజన్







మొదటి పేజీ తరువాయి

కోట్లాది రూపాయల నిధులు గత ప్రభుత్వంలో ప్రతి డివిజనకు సిసి రోడ్లు సైడ్ రైలు ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం విడుదలైన విషయం తెలిసిందే. కానీ కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ కు మాత్రం నిధులు వచ్చాయో రాలేదు పట్టించుకునే నాధుడు లేక రోడ్ల పరిస్థితి సైడ్ రైలు పరిస్థితి యథాస్థితిగా ఉండటంతో వర్షాకాలంలో రోడ్లు పల్లెటూరుని కూడా తలపించే విధంగా పల్లెటూర్లో కూడా ఉండని విధంగా పట్టణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే నాధులు లేక పట్టించుకునే వారు లేక ప్రజాప్రతినిధులు అధికారులు నిమ్మకం నీరెత్తినట్టు వ్యవహరించటంతో ఈ ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొన్నదని ఈ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.. కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లోని రైల్వే లైన్ ఒకటి రెండు మూడు రోడ్లతో పాటు శివారు రహదారులు అద్వానంగా మారి బురదమయంగా రోడ్లు ఉండటంతో ప్రజలు ఆరుబయటక రావాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజా ప్రతినిధులకు అధికారులకు మంత్రులకు ఎమ్మెల్యేలకు ఉన్నత అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞాపనలు వినతి పత్రాలను సమర్పించిన ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కైకొండ గూడెం ఒకటో డివిజన్ తో పాటు పక్కనే ఉన్న మరికొన్ని రోడ్లు కూడా బురదమయంగా మారి అధ్వానంగా తయారు కావడంతో రోడ్లమీద నీరు నిలిచి దోమల బెడద వీధి కుక్కలు పందులు సంచరిస్తూ రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా ఉండటంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు.. లక్షలాది రూపాయలు నిధులు వేచించి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారితో పాటు ఉద్యోగస్తులు వివిధ రంగాలలో వ్యాపారం చేస్తున్నవారు ఇండ్లను కొనుగోలు చేసుకుని ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. వివిధ పనుల నిమిత్తం పగటిపూట వెళ్లి రాత్రిపూట ఇంటికి రావాలంటేనే ద్విచక్ర వాహనాలు కారులు ఇతర సౌకర్యాలతో బురదమయంగా గుంటల గుంటలుగా ఉన్న రోడ్లతో ప్రమాదాల బారినపడి బురదల్లో కూడా పడిపోయిన సంఘటనలు నిలుకుంటున్నాయి. చిన్న పిల్లలు వృద్దులు, పెద్దవారు ఈ రోడ్డుమీద ప్రయాణం చేయాలంటే ఇండ్ల నుంచి బయటికి రావాలంటేనే కాలు పెట్టలేక బయటికి రాకుండా ఉండలేక సతమతమవుతూ తప్పని పరిస్థితుల్లో బయటకొచ్చి నాన్న రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ డివిజన్ పాలేరు నియోజకవర్గంలో ఉండటంతో స్థానిక ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర మంత్రిగా ఉన్నటువంటి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ ఒకటో డివిజన్ పై ప్రత్యేక దృష్టి సారించి శివారు బజార్లు పై దృష్టి సారించి ఈ ప్రాంతంలోని సిసి రోడ్లు సైట్ లైన్లు విద్యుత్తు సౌకర్యం ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసి ఈ ప్రాంత ప్రజలకు అండగా నిలవాలని అభివృద్ధిని జరిపించాలని ఈ ప్రాంత వాసులు మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం కార్యక్రమం



**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ :** ఆదివారము తేదీ.28/07/24న ఖమ్మంలోని యస్.ఆర్ కన్వెన్షన్ హాల్లో జిల్లాస్థాయి కీ.,శే.,శేష్ కుమార్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారము ఘనంగా నిర్వహించబడినది. బల్లేపల్లి లోని నిర్మల స్కూల్ కరస్పాండెంట్

కీ.,శే.,శేష్ కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ఇవ్వడం జరిగినది దానిలో భాగంగా బేబీ మూన్ పాఠశాలలో పనిచేస్తున్న జి రమాదేవి మరియు పి స్వరూప గోడ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్నారు రమాదేవి 2000 సంవత్సరంలో పాఠశాలలో చేరి ఇప్పటికీ తమ వృత్తిని కొనసాగిస్తున్నారు.జి.రమాదేవి బేబీ మూన్ పాఠశాల విద్యార్థియే గావడం గమనాహరం. పి. స్వరూప కూడా 2009 సంవత్సరంలో చేరి గత 15 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలుగా తన సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరన్న డైరెక్టర్ కేస భాస్కర్ సహాయ సహకారాలలో ఇంతకాలం సేవలు అందించగలమని తెలియజేశారు ఈ సందర్భంగా వారిని కరస్పాండెంట్ వీరన్న డైరెక్టర్ భాస్కర్ అభినందించారు.

# కారేపల్లిలో పర్యటించిన అదనపు కలెక్టర్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి 29)మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ మదుసూధన్ నాయక్ సోమవారం పర్యటించారు. కారేపల్లిలోని కస్తూర్భాగాంధీ విద్యాలయం, తహసీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కిచెన్ రూమ్, స్టోర్ రూమ్, మరుగుదొడ్లను పరిశీలించారు. నిర్వాహకులకు సూచనలు చేశారు. విద్యార్థులతో ముచ్చటించి వారికి పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందాయా అనిఅడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో చేరుకోని ధరణి దరఖాస్తులు పెండిరగ్, పరిష్కార సమ్యలపై ఆరా తీశారు. దరఖాస్తులు పెండిరగ్ పై దృష్టి పెట్టాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంకు రోజువారి లక్ష్యం పెట్టుకోని పరిష్కరించాలన్నారు. ఆదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ సంపత్ కుమార్ ఉన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం వితరణ



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 29)మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కె. గౌసుద్దీన్ సోమవారం బియ్యం వితరణ చేశారు. కారేపల్లి అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఆదెర్ల నాగేశ్వరరావు అనారోగ్యంతో మృతు చెందారు. మృతుని ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకోని 50 కేజీలు బియ్యంతో పాటు నగదు ఆర్థిక సాయం చేశారు. కారేపల్లి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిరంతం నిర్వహించే గౌసుద్దీన్ సేవలను ప్రతి ఒక్కరు కొనియాడుతున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎండీ.ఖలీలుల్లాఖాన్,ఆదెర్ల హరి,ఎర్రగడ్డి ఉపేందర్,సాయి,వినిత్,దామర్ల నాగరాజు, అబ్దుల్ వాహెబ్, బాల తదితరులు పాల్గొన్నారు.

# ఇరు మంత్రులను కలిసిన ఇరు చైర్మన్‌లు





**పెనుబల్లి/ సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కల్లూరు వ్యవసాయమార్కెట్ చైర్మన్ భాగం నీరజా దేవి ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, డైరెక్టర్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ను హైదరాబాదులోని వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన నియమితులైన ఇరు వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ లను, వైస్ చైర్మన్ లను శాలువాలతో వారు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం





## జర్నలిస్టులకి అండగా ఉంటాం : డాక్టర్ మట్ట దయానంద్

## ఘనంగా సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆత్మీయ సమ్మేళనం

**పెనుబల్లి/ సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** జర్నలిస్టులు చెడుని చెడుగా.. మంచిని మంచిగా... సమాజంలో జరిగే అవినీతి అక్రమాలను నిర్భయంగా వెలికి తీసి ప్రజల ముందు ఉంచాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ అన్నారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఆత్మీయ సమ్మేళనం సత్తుపల్లి పట్నంలోని జె.కన్వెన్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనం గా ఎన్నికైన సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుధాకర్, సెక్రటరీ అరుణ్ గౌరవ అధ్యక్షులు సైబుద్దీన్ లను సన్మానించారు. కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం జర్నలిస్టుల భవిష్యత్తుకి ఆసరాగా ఫండ్ ఖచ్చితంగా ఇచ్చి తీరుతామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు జర్నలిస్టులకు ఇల్లు, స్థలాలు కేటాయించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్య విషయంలో ఇప్పటికే తమ హాస్పిటల్ ఫీజుల్లో జర్నలిస్టులకి రాయితీలు ఇస్తున్నామని గుర్తు చేశారు. సత్తుపల్లి ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి జర్నలిస్టులకు రాయితీ కల్పిస్తామని అన్నారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో జర్నలిస్టులకు కార్డులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టులకు ఇల్లు మంజూరు చేసే విషయంలో తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకుని అండగా ఉంటామని తెలియజేశారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్ కమిటీ డాక్టర్ మట్టా దయానంద్ కి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ, కురుమ సోదరుల డిడి ల నగదు వాపస్

## ఎమ్మెల్యే రాగమయి ప్రత్యేక చొరవ

## కురుమ యాదవ సమస్యకు పరిష్కారం

## హర్షం వ్యక్తం చేస్తున్న కురుమ యాదవ కుటుంబ సభ్యులు



**పెనుబల్లి/ సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** సత్తుపల్లి నియోజకవర్గ కురుమ యాదవ సోదరులకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ తీపి కబురు అందించారు. గతంలో గొర్రెల కోసం డీడీలు తీసిన యాదవ కురమ సోదరులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాపసు ఇవ్వడం జరుగుతుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సత్తుపల్లి నియోజకవర్గంలో గొర్రెల కోసం డీడీలు కట్టి గొర్రెలు రాక, డిడి సొమ్ము వాపసు రాకపోవడంతో యాదవ కురుమ సోదరులు ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యారు. వారి ఆర్థిక పరిస్థితిని, కుటుంబ సభ్యుల ఆవేదన తెలుసుకున్న ఎమ్మెల్యే మట్ట రాగమయి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యేగా తన మాట నిలుపుకున్నారు. ఎమ్మెల్యే ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి చొరవ తీసుకొని తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు పూర్తి వి వ ం ా ల ం అందించారు. సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల సంబంధించి సుమారు 2,600 మందికి గాను 800 మంది యాదవ కురుమ ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో అధికారులతో చర్చించి డిడి నగదుని బాధితులకు అందించడం జరుగుతుంది. మిగిలిన బాధితులకు మరో నాలుగు ఐదు రోజుల్లో అందించడం జరుగుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే వర్గాలు తెలియజేశాయి. డీడీల నగదు తిరిగి రావడంతో యాదవ కురమ సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాగమయి, కాంగ్రెస్ నేత డాక్టర్ దయానందకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పొలంబాట పట్టిన విద్యుత్ శాఖాధికారులు

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధి రాఘవాపురం గ్రామంలో సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విద్యుత్ వినియోగం పై అవగాహన ,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సూచనలు తెలియజేశారు. విద్యుత్ సంబంధిత సమస్యల గురించి రైతులను విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్ లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ మోటారు తీసుకునే కరెంట్ తగ్గటం తో పాటు ఇతర ప్రయోజనాలను ప్రత్యక్షముగా రైతులకు వివరించటం జరిగినది. ఈ కార్యక్రమములో విద్యుత్ అధికారులు యస్ ఈ సురేంద్ర డి ఈ రామారావు ఏడి తిలక్, ఏ ఈ వెంకన్న లైన్మెన్ కిషన్, విజయ్ రైతులు కొల్లి గోవిందరావు, దొబ్బల నరసింహారావు, పెంట్ల అప్పారావు, వడ్డే రామారావు, అబ్బూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు...





# ప్రెస్ క్లబ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సండ్ర



**పెనుబల్లి /సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** సత్తుపల్లి పట్టణంలోని జె.కన్వెన్షన్ హాల్లో జరిగిన సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్, సెక్రటరీ అరుణ్, గౌరవ అధ్యక్షులు షైబుద్దిన్ లను సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు షేక్ రఫీ, ఎంపీపీ దొడ్డా హైమావతి - శంకర్ రావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు, జడ్పిటిసి సభ్యులు కూసంపూడి రామరావు, కొత్తూరు ఉమమహేశ్వరరావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, వల్లభనేని పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది సుగ్గల వెంకట గుప్తా కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ప్రముఖ న్యాయవాది సుగ్గల వెంకట గుప్తా తండ్రి సుగ్గల కృష్ణమూర్తి ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకొన్న భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు తానా అధ్యక్షులు కోమటి జయరాం ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్, బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో కలిసి వెంకట్ గుప్తా ఇంటికి వెళ్లి వెంకట గుప్తాను వారి అమ్మగారైన కృష్ణవేణిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గరికపాటి మోహన్‌రావు మాట్లాడుతూ సుగ్గల కృష్ణమూర్తి జ్యేష్ట స్వయంసేవకని వారికి మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయితో మంచి సంబంధాలు కలిగి ఉండేవారని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ యాదవ్, ఖమ్మం వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి దీకొండ శ్యామ్, అర్బన్ టౌన్ ఉపాధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల పొలం బాట!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధి బి ఎన్ బంజారా గ్రామంలో సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విద్యుత్ వినియోగం పై అవగాహన ,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సూచనలు తెలియజేశారు. విద్యుత్ సంబంధిత సమస్యల గురించి రైతులను విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్ లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ మోటారు తీసుకునే కరెంట్ తగ్గటం తో పాటు ఇతర ప్రయోజనాలను ప్రత్యక్షముగా రైతులకు వివరించటం జరిగినది. ఈ కార్యక్రమములో విద్యుత్ అధికారులు ఏ డి ఈ.వైవి ఆనంద్ కుమార్. కొత్త లింగాల ఏఈ శ్రీనివాసులు. సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందించి మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముండ్ర నాగ ప్రసాద్ బృందం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాచేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముండ్ర నాగప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావును కలిసి పుష్పగుచ్ఛు అందించి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల మాట్లాడుతూ...మిమ్మల్ని అందరిని చూడటం ఆనందంగా ఉందని అన్నారు.రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో అందరూ కలిసి కాంగ్రెస్ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.గ్రామంలో మీరందరూ కలిసి పార్టీని ప్రతిష్ట పరచాలని చెప్పారు. రాయలను కలిసిన వారిలో మక్తల రామకృష్ణ, పిఏసిఎస్ మాజీ సొసైటీ చైర్మన్ పచ్చ తిరపతయ్య,కళ్లెం శ్రీను, గారపాటి లక్ష్మి నారాయణ,రాయల రాజేందర్,గట్టిగుండ్ల వెంకటేశ్వర్లు,మండల యువజన కాంగ్రెస్ నాయకుడు గట్టిగుండ్ల విజయ్ పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ సిద్ధం

### గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ స్థానం పదిలం...గెలుపు తథ్యం

### కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ సిద్ధం అని పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు వెల్లడించారు.తన సొంత గ్రామంలో ఆదివారం సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త ఎదురు చూస్తున్నాడని వెల్లడించారు.గ్రామాల్లో వృద్ధుల నుంచి యువకుల వరకు కాంగ్రెస్ పార్టీ ఎవరిని నిలబెట్టినా గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జిల్లాలోని ముగ్గురు మంత్రుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టంగా ఉందన్నారు.గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని చెప్పారు.గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు.గ్రామాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

## కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి :ఇఫ్టూ జిల్లా కార్యదర్శి, జి.రామయ్య




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి జీ.రామయ్య డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం (నాల్గోవ) మహాసభ పగిడికత్తుల సాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ...సంక్షేమ బోర్డుల ద్వారా కార్మికుల కు మెరుగైన సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. మోడీ కార్పోరేట్ శక్తులకు రెడ్ కార్పెట పరిచారని అన్నారు. కార్మికుల ను మాత్రం పట్టించుకోవటం లేదని అన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లకు మార్చి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేస్తున్నారని అన్నారు.కార్మిక హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షుడు గా యాకోబ్ ప్రదాన కార్యదర్శి గా పిచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా దాసరి వంశీ కోశాధికారిగా.ఎన్. శ్రీనివాస్,చెట్టు శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ వారి డివిజన్ కార్యదర్శి బందేల వెంకయ్య,పగిడికత్తుల రామదాసు, పుల్లయ్య, వెంకన్న లెనిన్, రాజపుత్ర జనార్ధన్ సింగ్,లక్కం మంగయ్య,చిర్ర బిక్షం,కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## బదిలీపై వెళ్లిన వారికి చిరు సన్మానం..

### ఉద్యోగ ధర్మములో ఇదొక భాగం...రాంబాబు




**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) :** తహశీల్దార్ కార్యలయంలో గత కొన్నేళ్లుగా వివిధ ఓదాలోపనిచేసి బదిలీలపై వెల్లుతున్న అధికారులకు చిరు సన్మాన కార్యక్రమాన్ని తహశీల్దార్ కార్యలయంలో సోమవారం ఏర్పాటు చేశారు.తహసీల్దార్ గ ఆర్.రా%శీ%బాబు గతకొంత కాలంగా పనిచేసి మధిర తహశీల్దార్ గ బదిలిఅయ్యారు.గత కొన్నేళ్లుగా నాయబ్ తహశీల్దార్ గా పనిచేసిన రాగం.ఎర్రయ్య మహబూబబాద్ జిల్లాలోని కేససముద్రం నాయబ్ తహశీల్దార్ గ బదిలికాగ,ఏ ఎస్ ఓ పనిచేసిన కమలకుమారి అదే ఓదా మీద రఘునాదపాలెం మండలానికి బదిలిఅయ్యారు. సీనియర్ అసిస్టెంట్ విజయ్ ఖమ్మం అర్బన్ మండలానికి, అటెండర్ రాదమ్మ ఖమ్మం రూరల్ మండలానికి ఒకే సారి ఐదుగురు బదిలిఅయ్యారు.ఈ మేరకు స్థానిక సిబ్బంది బదిలీపై వెళ్ళేవారికి వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి శాలువలతో ఒక్కొక్కరిని సన్మానించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రాంబాబు,నయాబ్ తహశీల్దార్ రాగం.ఎర్రయ్య మాట్లాడుతూ...గత కొన్నేళ్లుగా పనిచేసిన మాకు మండల ప్రజానీకం,ప్రజాప్రతినిధులతో పాటు సహా ఉద్యోగస్తులు అన్నివిధాలుగా సహకరించారని,ఉద్యోగ ధర్మంలో బదిలీ,ప్రమోసన్,ఉద్యోగ విరమణలాంటివి ఉద్యోగస్తులకు ఎప్పుడైన ఉండేవని అన్నారు.మనం పనిచేసిన సమయంలో ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడు వారి కళ్ళలో కనిపించే ఆనందం మనకు సన్మాన%శీ%లాంటిదని పేర్కొన్నారు.నేటి వరకు మాతో పనిచేసిన వారిని మరిచిపోకుండా ప్రతి ఒక్కరు మా మదిలో ఉంటారని భావోద్వేగాలతో అన్నారు.సన్మానం చేసిన వారిలో తహశీల్దార్ సిబ్బంది ఆర్ ఐ అశోక్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ గిరి,వెంకటకృష్ణ,సురేష్,నాగులమీరా,ఎస్కే.మదార్,రికార్డ్ అసిస్టెంట్ ఆనంతు,అటెండర్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

## పల్లె పల్లె షాపుల్లో గుట్టు చప్పుడు కాకుండా గుట్కాల విక్రయాలు..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో పట్నాలలో,గ్రామ గ్రామాన గుట్కా దందా గుట్టు చప్పుడు కాకుండా సాగుతోంది.గుట్కాల అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.పల్లె నుండి పట్నందాకా ఎక్కడపడితే అక్కడ జోరుగా వ్యాపారాలు సాగుతుంది. ప్రభుత్వాలు నిషేధించిన,నిషేధిత గుట్కా వ్యాపారం గుట్టుగా సాగుతోంది.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గుట్కాల నిషేధం అమలు చేస్తున్నప్పటికీ కొందరు అక్రమార్కులు మాఫియాను తలపించే విధంగా గుట్కా సామ్రాజ్యాన్ని తెలంగాణ రాష్ట్రంలో నడిపిస్తున్నారు.అన్ని శాఖల అధికారుల ఎత్తులను చిత్తు చేస్తూ మాఫియా డాన్లుఎత్తులు వేస్తూ నిషేధిక గుట్కాను కిరాణా షాపులకు చేరవేస్తున్నారు. పోలీసులు శాఖ వారు అక్కడక్కడా దాడులు చేసి పట్టుకున్నప్పటికీ వ్యాపారాన్ని అదుపు చేయలేకపోతున్నారు. విచ్చలవిడిగా అమ్మకాలు.ప్రభుత్వం నిషేధిత గుట్కా ఉత్పత్తులపై నిషేధం ఉన్నా కొంతమంది వ్యాపారులు పోలీసుల కన్నుగప్పి విక్రయాలు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లోని దుకాణాల్లో రకరకాల బ్రాండ్ల పేరుతో గుట్కాలు విక్రయిస్తున్నారు.నోటి,గొంతు, నాలుక వివిధ రకాల క్యాన్సర్కు కారణమవుతున్న గుట్కాలను నిషేధించింది.ఈ గుట్కాలను ఉత్పత్తి చేయడం, విక్రయించడం నిషేధం.అయిన పొగాకు అలవాటు పడిన వాళ్లు మరవలేక బానిసలవుతున్నారు.వీటిని ఆసరా చేసుకొని గుట్కా వ్యాపారులు గుట్కాలను విక్రయిస్తున్నారు.ఎ గల్లీ ఏ కిరాణ షాపులో చూసినా ఏ పాన్ డబ్బాలోకి తొంగి చూసినా పాన్ మసాలా లేకుండా దుకాణంలో కన్పించదు.అడపదడపా పోలీసులు దాడులు చేస్తున్నా వాళ్ల కన్నుగప్పి కిరాణా దుకాణాదారులు పాన్ డబ్బాలలో విక్రయాలు చేస్తున్నారు. ఈ వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు నివారించే వారే కరువయ్యారు.రాష్ట జిల్లా మండల ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని 2013 జనవరి 9వ తేదీ నుంచి ప్రభుత్వం గుట్కా పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించింది.ఈ గుట్కాలు,పాన్ మసాలు విక్రయించడం చట్టరీత్యా నేరం వీటి వినియోగం ద్వారా గొంతు క్యాన్సర్ బారిన పడటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.అయితే ఈ నిషేధం ఎక్కడా కనిపించడం లేదు.గ్రామీణ ప్రాంతాలలో బహిరంగంగా విక్రయాలు కొనసాగుతున్నాయి.ఇవేమి ఏమి అధికారులకు కనిపించక పోవడం విచారకరం.తెలంగాణ ప్రభుత్వం గుట్కా నిషేధాన్ని అమలు చేసి బాధ్యతను మూడు శాఖలకు అప్పగించింది.రెవిన్యూ,పోలీస్,అహార తనిఖీ అధికారులు.సంయుక్తంగా గుట్కా విక్రయాలను అడ్డుకోవాల్సి ఉంది.కానీ రెవిన్యూ,పోలీసు శాఖ,ఆహార తనిఖీ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.అధికారులు అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు.దీంతో గుట్కా వ్యాపారులు ఈ నిషేధం బాగా కలిసొచ్చింది.ఈ నిషేధం మాటున లక్షల్లో కోట్ల లాభాలను ఆర్జిస్తున్నారు.వీటి ధరలు మూడు నాలుగు గింతలు చేసి విక్రయిస్తున్నారు. రెండు రూపాయలు ధర కలిగిన గుట్కాను ఐదు లేక ఆరు రూపాయలకు విక్రయిస్తున్నారు.2 రూ,అంబార్,హాయ్ 15,20 లకు,పదిరూపాయలకు ధర కలిగిన పొగాకు హాన్స్ ప్యాకెట్ ను25 నుంచి 30 రూపాయల వరకు అమ్ముతున్నారు.ఈ గుట్కా వ్యాపారులు.అధికారులకు కొంత మంది భారీగా మామూళ్ళు ముట్ట చెబుతున్నారని ఆరోపణలు లేకపోలేదు.దీంతో ఈ నిషేధం ఎక్కడ కనిపించడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గుట్కా వ్యాపారం పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.అధికారులు పోలీస్ శాఖ వారు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని, మండల ప్రజల అనుకుంటున్నారు. ఏ గల్లీ షాపులో చూసిన గుట్కా ప్యాకెట్లు దర్శనమిస్తాయి. నిషేధం పేరు చెప్పి వ్యాపారులు గుట్కా ప్యాకెట్లను అధిక ధరకు విక్రయిస్తున్నారు.ఈ గుట్కాలపై నిషేధం ఉన్నా పాన్ మసాల పేరుతో గుట్కాలను విక్రయిస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న పై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజలు అనారోగ్యం పాలై ఒళ్ళు ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. అధికారులు మామూళ్ళ మత్తులో జోగుతున్నారని మండల ప్రజలు అనుకుంటున్నారు.పోలీసులు శాఖ సరఫరాపై ఉత్పత్తిపై దృష్టి కేంద్రీకరించి,విక్రయాలను మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. జిల్లా మండల ప్రజలు అనుకుంటున్నారు.మండల తాసిల్దార్ ను వివరణ కోరగా.. గుట్కాలు విక్రయించే వారిపై ఉక్కు పాదం మోపుతామని పోలీసు వారు రెవిన్యూ శాఖ ఎక్సైజ్ శాఖ కలిసికట్టుగా నిషేధిత గుట్కాలను గంజాయిని మొదలగు వాటిని తనిఖీలు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

- తెలంగాణలో రాష్ట్రంలో అమలు కానీ గుట్కా నిషేధం.?
- గుట్టుగా సాగుతున్న గుట్కా దందా..విచ్చలవిడిగా అమ్మకాలు పట్టించుకోని అధికారులు
- కోట్లకు పడలెత్తుతూన్న.. గుట్కా వ్యాపారస్తులు..



## రేంజ్ ఆఫీసర్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ టైగర్స్ డే





**అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్)–**
అటవీ జంతువుల సంరక్షణతో పాటు పులులను కాపాడవలసిన బాధ్యత అందరి పై ఉందని అశ్వాపురం ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ రమేష్ అన్నారు. సోమవారం ప్రపంచ పులుల దినోత్సవాన్ని అయన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వాపుర రేంజ్ పరిధిలో అమ్మగారిపల్లి, మొండికుంట బీట్ పరిధిలో వలస ఆదివాసుల నివాస గ్రామాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి అటవీ జంతువుల సంరక్షణ గురించి వారికి అవగాహన కల్పించి అనంతరం మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడవులు అంతరించిపోవడం వలన నివాస ప్రాంతాలకు పుల్ వస్తున్నాయని వాటికి సరైన నివాసం లేకనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. పర్యావరణ పరిరక్షణ తోడ్పాటుకు అడవిలో పులులు ఉపయోగపడతాయని, మన దేశం లో 70 శాతం పులులు ఉన్నాయని. నానాటికి అంతరించిపోతున్నాయని దాన్ని గల కారణం వాటి గోర్లు, చర్మం, అతి విలువ కలిగి ఉండటం ద్వారా వేటగాళ్లు వాటిని అంతమొందిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది డిప్యూటీ రేంజర్లు, సెక్షన్, బీట్ ఆఫీసర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాగా సీతారాములు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –**
సింగరేణీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్‌కు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సోమవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్మిక పక్షపాతి, పర్యావరణ ప్రేమికుడు సింగరేణీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ మరింత ఉన్నత స్థానంలో ఉండాలని ఆయన కోరారు.

## ఏఐటీయుసి నూతన మండల కమిటీ ఎన్నిక

### –అధ్యక్ష, కార్యదర్శులుగా పూనెం సుజాత,కుంట సహదేవ్





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
ఏఐటీయుసి నూతన కమిటి ని మండల కేంద్రంలో ఎన్నుకోవడం జరిగింది. మండలాధ్యక్షులుగా పూనెం సుజాత, ప్రధాన కార్యదర్శిగా కుంట సహదేవ్, ఉపాధ్యక్షులుగా పరమ ప్రభుదాస్, సహాయ కార్యదర్శిగా చింత నర్సమ్మ, ఎమ్.డి డౌలత్, కోశాధికారి గా బుడిగ మంగల ను ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్య వర్గ సభ్యులుగా కరకపల్లి మమత, ఈసం అరుణ కీసరి కన్నయ్య, ఎమ్.డి సద్దాం ఆరీప్ లను ఎన్ను కోవడం జరిగింది. ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనలో మండల భాద్యులుగా శక్తి వంచన లేకుండా పోరాడుతామన్నారు.అలాగే మండల వ్యాప్తంగా కార్మికులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా కమిటీ తో కలిసి ఉద్యమాలు జరుపుటకు కంకణ బద్దంలమై ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, జమలయ్య, రేసు ఎల్లయ్య, పరమ ఇమ్మానియేల్, కొమరం హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### –ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన



**మణుగూరు,సూర్య(మేజర్‌న్యూస్)–**
మండలపరిధిలో ఆదివాసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించుటకు ఆదివాసీ ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, జనరల్ సంఘాలు, మహిళా సంఘాలు, ఆదివాసీ నాయకులు, రాజకీయవేత్తలు, ముఖ్య నాయకులు సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి హెడ్ క్వార్టర్ అయినటువంటి మణుగూరు మండలంలోని, ప్రతి ఒక్క గూడెం నుండి గ్రామ గ్రామాల్లో భారీ ఎత్తున ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరపాలని, ముఖ్యంగా మండల కేంద్రమైన మణుగూరులోని ఆదివాసీలంతా ఒక్కటిగా ఈ ఒక్క పండుగను జరుపుకోవాలని పలు అఖిలపక్ష ఆదివాసీ సంఘాలు కలిసి, మణుగూరు ఆదివాసీ జేఏసీని ఏర్పాటు చేయడమైనది.ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ ప్రపంచ దినోత్సవాన్ని నిర్వహించాలని అందుకు ఆదివాసీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఆదివాసీ సంప్రదాయాలు, సంస్కృతి, నృత్యాలతో కొమరం భీం ఆశయ సాధనకై హక్కులకై జల్ జంగిల్ జమీన్ హమారా నినాదంతో భారీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ.. మణుగూరు అంబేద్కర్ సెంటర్లో గల కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలతో సత్కరించుకొని, జండా ఆవిష్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీలంతా కూడా ప్రతి గ్రామాల నుండి ఎక్కువ సంఖ్యలో హాజరై ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జయప్రదం చేయవలసిందిగా మణుగూరు ఆదివాసీ జేఏసీ పిలుపునివ్వడం జరిగింది.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

### –ఎమ్మెల్యే పాయంకి వినతి పత్రం అందజేసిన ఐఎఫ్ టియు నాయకులు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–**
వర్షాకాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు సంక్షేమానికి సంబంధించి శాసన సభ దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఐఎఫ్‌టియు అనుబంధం గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నాసర్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి తమకు ఎంతో కొంత మేలు జరుగుతుందని సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాల అమలు లేదా రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 22 ఏదో ఒకటి అమలు చేసి వారి జీతాల పెంపుకు చర్యలు చేపట్టాలన్నారు.అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశాన్ని సభలో చర్చకు తేవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని, సింగరేణి సిఎండిఎన్‌తో కూడా మాట్లాడాలని కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగే అన్ని విధాల ప్రయత్నాలు చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని కోరినట్లు ఆయన తెలిపారు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రీవెన్స్ డే" కార్యక్రమం ద్వారా బాధితుల సమస్యల పరిష్కారం

### –భాదితులకు భరోసా కల్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–**
గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 05 గురు భాదితులు ఎస్పీని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు.ఇందులో ముగ్గురు భాధితులు తమ భూమిని వేరే వ్యక్తులు ఆక్రమించారని తమకు న్యాయం చేయాలని కోరారు. ఒక మహిళ తన భర్త బాగా త్రాగి వచ్చి ఇంట్లో అందరిపై దాడి చేస్తున్నాడని, పోలీసు స్టేషన్లో కేసు పెట్టినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు.ఒక వ్యక్తికి ఎక్కువ మొత్తంలో బంగారాన్ని తక్కువ రేటుకి ఇస్తానని మాయమాటలు చెప్పి డబ్బులు తీసుకుని నకిలీ బంగారం ఇచ్చి చీటింగ్ చేసాడని ఫిర్యాదు చేశారు.ఈ ఐదుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

# వాహనాల తనిఖీ చేసిన ఎస్ఐ సురేష్ కుమార్



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)-

జూలై 28 నుండి మావోయిస్టు పార్టీ ఆగస్టు 3 వరకు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించాలనిఆ పార్టీ నేతలు పిలుపునివ్వడంతో ఏజెన్సీ ప్రాం తాల్లో పోలీసులు నిఘా పెంచారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు అశ్వాపురం మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సోమవారం ఉదయం అశ్వాపురం ఎస్ఐ సురేష్ కుమార్ తమ సిబ్బందితో ఆధ్వర్యంలో మొండికుంట గ్రామపంచాయతీ లోని బిజీ కొత్తూరు స్టేజి వద్ద వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించి అనుమానాస్పద వ్యక్తుల ఆధారాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హాస్పిటల్ డివైసీఎంఓను సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)-

నూతనంగా సింగరేణి ఇల్లందు ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా భాద్యతలు చేపట్టిన నర్సింహరావును ఏరియా ఎఐటియుసి(సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్) ప్రతినిధి బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ లు హాస్పిటల్ లో నెలకొన్న కొన్ని సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం నూతన భాధ్యతలు చేపట్టిన డివైసీఎంఓ నరసింహారావు పూర్తి స్థాయిలో సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఎఐటియుసి జిల్లా సమితి సబ్యులు గుగులోత్ కృష్ణ, జీఎం ఆఫీస్ ఫిట్ సహయ కార్యదర్శి అజ్మీరా కీషోర్, హాస్పిటల్ ఫీట్ కార్యదర్శి అనీత, సహయ కార్యదర్శి షేక్ చాంద్ పాష, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య చౌదరికి ద్వితీయ ఉత్తమ నటుడు అవార్డు

**-ఈనెల 20 నుండి తిరుపతిలో జరిగిన "హనుమ" అవార్డు నాటక ఉత్సవాలు**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -

ఈనెల 20 నుండి 28 వరకు అభినయ ఆర్ట్స్ తిరుపతి వారి ఆధ్వర్యంలో తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగిన జాతీయస్థాయి నాటకోత్సవాలలో ( హనుమా అవార్డ్స్) ఖమ్మం కల్చరల్ అసోసియేషన్ వారు ప్రదర్శించిన బ్రహ్మశ్రీ విశ్వామిత్ర నాటకంలో వశిష్ఠుడిగా ప్రధాన పాత్రలో నటించిన పాల్వంచకు చెందిన ప్రముఖ రంగస్థలనటులు పాకాల పాటి రోశయ్య చౌదరి కి ప్రతిష్టాత్మక ఉత్తమ సహాయ నటుడు హనుమ అవార్డు లభించింది.నాటకము ఆధ్యంతము తన నటనా కౌశల్యంతో పాత్రోచితంగా నటించి ప్రేక్షకులను అబ్బురపరచి అలరించాడు. గతంలో కూడా జాతీయస్థాయిలో ఉత్తమ నటనను ప్రదర్శించి అనేక అవార్డులు పొందిన విషయము అందరికీ విదితమే. రోశయ్య చౌదరి ఈ అవార్డు సాధించినందుకు తెలంగాణ పాల్వంచ కళాకారుల సంఘం కొండంవెంకన్న, డాక్టర్ నామా బుచ్చయ్య, శ్రీపాద సత్యనారాయణ, డోలిసారయ్య పాతూరు రామ్మోహన్ రెడ్డి చింతలచెరువు గోవర్ధన్ ఎస్ కే భాషా, ఎస్కే కాశిం షేక్ మాబ్ ,మోహన్ ,కాల్వ విజయ్ బొల్లం రాంబాబు, అరుణ కుమార్ బాలస్వామి, మూడు లక్ష్మణ్, కేళోతు కృష్ణ, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# లింగన్న ఆశయాల సాధనకై పోరాడాలి-ఆవునూరి మధు

ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్) -

సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పూనెం లింగన్న ఆశయాల సాధనకై పోరాడాలని సిపిఐ(యం-యల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లందు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి అధ్యక్షతన నిర్వహించిన లింగన్న 5వ వర్ధంతి సంతాప సభలో ఆవునూరు మధు పాల్గొని మాట్లాడారు.లింగన్న వర్గ పోరాటం అనే అగ్నిగుండంలో తనకు తాను నిగ్గు తేల్చుకుంటూ ఒక నిజమైన కమ్యూనిస్టుగా రూపొందాడని, చంద్రపుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాటాన్ని నడిపించడానికి అవసరమైన ఆచరణను అనుసరించి పనిచేశాడన్నారు.లింగన్న ఆలోచనలకు విప్లవం సాధించేంత వరకు ప్రాధాన్యత ఉంటుందని ఆయన ఆలోచనలను నిజం చేస్తూ ప్రజలు ఉద్యమించాలన్నారు. లింగన్న మార్క్సిజం, లేనినిజం, మావో ఆలోచనా విధానం వెలుగులో పనిచేశాడని, గ్రామాలలో ఆదివాసీలు, గిరిజనులు, దళితులు ఇతర పేదలు పట్టణ కార్మిక వర్గాలను ఐక్యం చేసి ఈ వ్యవస్థ మార్పు కోసం కూడగట్టాడని, నూతన ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణం కోసం అంకితమై సాయిధ మార్గం ఎంచుకొని, ప్రతిఘటన పోరాటంలో ప్రాణాలర్పించారన్నారు.ఉద్యమాలే ఊపిరిగా, ప్రజలే ప్రాణంగా ఈ దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం



చేసాడన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరావు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,న్యూ డెమొక్రసీ డివిజన్ నాయకులు బొగ్గారపు సంగయ్య,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్తీ కోటమ్మ,కల్తీ సుభద్ర, పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి, జిల్లా అధ్యక్షులు చింత నరసింహారావు, రాష్ట్ర నాయకులు వాంకుడోత్ మోతీలాల్, పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.మస్తాన్, జిల్లా కార్యదర్శి ఇరుప రాజేష్, న్యూ డెమోక్రసీ, పివైఎల్, పిడిఎస్‌యు, ఐఎఫ్టియు, పిఓడబ్ల్యు నాయకులు వాంకుడోత్ సరోజన, చింత రజిత,మంగ లత,ముసలి సతీష్, బొగ్గారపు రాజు, కొప్పుల శ్రీనివాస్, అటికం శేఖర్, పూనెం మంగ, ఇరుప సమ్మక్క, ఎనగంటి లాజర్, సామ వినోద, తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి హైటెక్ కాలనీలో మొక్కల పెంపకం- జి.యం





టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-

టేకులపల్లి సింగరేణి హైటెక్ కాలనీలో సింగరేణి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం జన్మదిన సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఇల్లందు ఏరియా సింగరేణి జిఎం జాన్ ఆనంద్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఎన్.బలరాం సింగరేణి సంస్థ సి, యండి గా బాధ్యతలు తీసుకున్న తరువాత, వారు బొగ్గు ఉత్పత్తిలో, ఉత్పాదక, రవాణాలో గత ఆర్థిక సంవత్సరం 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేదించుటలో వారి కృషి ఎంతో ఉందని, సింగరేణి సంస్థను అభివృధిపథంలో నడిపిస్తూ అధికారుల, ఉద్యోగుల మన్ననలు పొందుతూ సింగరేణి సంస్థ ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తూ, మరోవైపు కార్మికులకు సంక్షేమంకు పెద్దపిట వేస్తూన్న మన సంస్థ సి,యండి యాన్.బలరాం, రెగ్యులర్ కార్మికు, ఒప్పంద కార్మికుల కుటుంబాలకు బ్యాంకు అధికారులతో మాట్లాడి నూతన ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నారని, అదే విధంగా వారికీ పర్యావరణం పై ఎంతో మక్కువ ఉన్న వ్యక్తి, వారు సుమారుగా 19 వేల మొక్కలను స్వయంగా నాటారని, వారిని ట్రీ మాన్ అఫ్ తెలంగాణా అని పిలుస్తారన్నారు. వారి జన్మదినం సందర్భంగా ఈ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని, వారికీ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి వారు మొక్కలు నాటి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్, ఎజియం(ఫారెస్ట్రీ) హరినారాయణ, డి.వై.పి.యం కృష్ణ, వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపా అధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వరద బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

## -ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి, - బత్తుల వెంకటేశ్వర్లు

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-

గోదావరి వరదలకు నష్టపోయిన వరద బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బూర్గంపాడు మండల కమిటీ సారపాక పార్టీ కార్యాలయంలో ఎస్.కె అబిదా అధ్యక్షతన జరి గింది. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు రెండు సార్లు వచ్చిన గోదావరి వల్ల లోతట్టు ప్రాంతం ముంపు గ్రామాలకు గోదావరి నీళ్లు ఇళ్లల్లోకి రావటం వల్ల ఆ కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన అన్నారు.అదేవిధంగా బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి ప్రభుత్వమే కట్టించాలని ఆయన కోరారు.అదేవిధంగా గోదావరి వరదలకు రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని, మోతే గ్రామం సారపాక,నాగినేని ప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపాడు, సంజీవరెడ్డి పాలెం, సోంపల్లి ఈ ప్రాంతం రైతుల పోలాలు



గోదావరిలో మునిగాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పత్తి,వరి నారు, వరి నాట్లు, పెసర ఇతర వాణిజ్య పంటలు గోదావరి వరదలకు నీటిలో మునిగి పోయాయని ఆయన అన్నారు. ఈ రైతులకు ప్రభు త్వం అధికారులు వరద పట్టిన భూములను సర్వే చేసి వారికి నష్టపరిహారం ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల మండలం కార్యదర్శి భయ్యా రాము, కమటం మరియమ్మ, కుంజా రాంబాబు, పాండయ్య, జీవన్, పాలక రమాదేవి, శ్రీరాము లు, రావులమ్మ, తిరపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్‌రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## – జాతీయ రహదారుల అదికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** ముర్రేడు రెండవ వంతెన నిర్మాణం త్వరలో సర్వీస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జాతీయ రహదారుల అధికారులకు ఆదేశించారు. సోమవారం మండలపరిధిలోని శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లయన్స్‌క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్‌చంద్ ముర్రేడు వంతెన నిర్మాణం వల్ల ప్రశాంత్‌నగర్, శ్రీనగర్ గ్రామపంచాయతీల ప్రజలు, పాఠశాలలకు వచ్చే విద్యార్థులు, దేవాలయాలకు వచ్చే భక్తులు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ సర్వీస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# సమస్యలు పరిష్కారం చేయమంటే ...అరెస్టులు చేస్తారా

## – ఆశావర్కర్ల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

## – సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** ఆశావర్కర్లుకు పిక్సిడ్ వేతనం అమలు చేయాలని, చట్ట బద్ధమైన సౌకర్యాల అమలు కోసం హైద్రా బాద్ దర్నాకు వెళ్ళుతున్న ఆశావర్కర్లను ఇండ్లకు వెళ్ళి అరెస్టులు చేయా డాన్ని సిఐటియు జిల్లా అద్యక్ష కార్యదర్శులు కె.బ్రహ్మాచారి, ఎ.జె.రమేష్‌లు ఖండించారు. కాంగ్రేస్ ఎన్నికలముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే విస్మరి స్తుందని విమర్శిం చారు. కొత్తప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు అవుతున్న కార్మిసమస్యల పరిష్కారా నికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా అరెస్టులు మార్గాన్ని ఎన్నుకోవంటం పట్ల సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అన్నపురెడ్డిపల్లి, అశ్వాపురం, ములకలపల్లి, అశ్వారావుపేట, కొత్తగూ డెంలో అరెస్టు చేసిన ఆశావర్కర్లను వారిని వెంటనే విడుదల చేయా లని నాయకులు డిమాండ్ చేశారు. స్వేచ్ఛగా దర్నాలో పాల్గొనే అవ కాశం ఇవ్వాలని, ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

# కొత్తగూడెంలోనే రైల్వే గూడ్స్ షెడ్‌ను నిర్మించాలి

## – కేంద్రమంత్రి నీ కోరిన బిజెపి జిల్లా నాయకులు నాళ్ల సోమ సుందర్ బృందం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల మంజూరైన రైల్వే గూడ్స్ షెడ్డు కొత్తగూడెం లోనే నిర్మిం చాలని భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు నాళ్ల సోమ సుందర్ బృందం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ఈ మేరకు వారు వినతి పత్రాన్ని సమర్పించారు. సోమ సుందర్ తో పాటు ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షులు బూరుగుపల్లి ప్రసాదరావు, ఉపాధ్యక్షులు రామలింగయ్య, కోశాధికారి దొడ్డి నాగేశ్వరరావు లు స్వయంగా ఈ విషయాన్ని మంత్రి కి చెప్పారు. దీనికి స్పందించిన హెూంశాఖ సహాయ మంత్రి సానుకూలంగా ఉన్నారని, కేంద్ర రైల్వే శాఖ మాత్యులైన అశ్విని వైష్ణవ్ దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లి పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు చెయ్యాలి

## –కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి

## –ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా

## –ఏఐటీయూసీ మండల 6వ మహాసభలో ప్రసంగించిన నాయకులు







**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏఐటీయూసీ మండల 6వ మహాసభలను సోమవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కొరకు వివిధ కార్మిక సంఘాలు పోరాటం నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 6వ మహాసభ లో పాల్గొని సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వాలు కార్మిక వర్గాలకు ప్రయోజనకరంమైన నిధులను కేటాయించలేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే చట్టాన్ని ప్రభుత్వ పాలకులు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అనేక పోరాటాలు నిర్వహించి సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుయుక్తులు పన్నుతోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యవస్థలకు అప్పగించేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వంలు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కార్మికుల అభ్యున్నతికి నిదుల కేటాంపుల జరుపలేదని, రాష్టం లో ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల కార్మికులు కు ఎలాంటి ప్రయోజనం చేకూరాలేదని, కనీస వేతనం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఏఐటీయూసీ అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి అనేక ప్రజా పోరాటాలు నిర్వహించిందన్నారు. ఎన్నోపోరాటాలతో సాధించుకున్న చట్టాలను మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుంత్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో ఏఐటీయూసీ నాయకత్వంలో పాలకులపై ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని సాబీర్ పాషా అన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కంచర్ల జమలయ్య నరాటి ప్రసాద్ లు మాట్లాడుతూ కార్మికులకు అనేక హామీలను నెరవేరుస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టి కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక ఉద్యమాలతోనే తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పాలకులు కనీస వేతన చట్టం,పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతో పాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను,కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వ చర్యలకు కార్మికువర్గం వ్యతిరేకిస్తూ హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ మహా సభ లో సిపిఐ వైరా డివిజన్ కన్వీనర్ ఎర్రబాబు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్,సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, అంగన్వాడి వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గోనె మణి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, సెకండ్ ఏఎన్ఎమ్స్ జిల్లా అధ్యక్షురాలు బానోత్ పార్వతి, అంగన్వాడీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య లలిత, ఏఐటీయూసీ నాయకులు గార్లపాటి వీరభద్రం,వల్ల మల్ల సామేలు, మల్కం వీరభద్ర, ముదిగొండ లక్ష్మి, పత్తిపాటి యోహాన్, ఊడల శ్రీను,కొట్టి శ్రీను, బలుగూరి నరసింహారావు,షేక్ కరిముల్లా, కత్తి గోపి,భూక్య లలిత తదితరులు పాల్గొన్నారు.

# టూవీలర్ బైక్ ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ ప్రవీణ్ కుమార్‌కు గాయాలు

## –తుంటి ఎముక విరిగినట్లు ఆసుపత్రి వర్గాల వెల్లడి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు పట్టణంలోని జగదాంబ సెంటర్లో యూటర్న్ తీసుకుంటు ఆగి ఉన్న విమల ఫోటోగ్రాఫర్ దాస్యం ప్రవీణ్ కుమార్ టూవీలర్ బైకును వెనుక నుంచి స్పీడ్ గా వస్తున్న మైనార్టీ హాస్టల్ వార్డెన్ జాన్మియా టూవీలర్ బైకు ఢీకొనడంతో ఫోటోగ్రాఫర్ ప్రవీణ్ కుమార్ కు గాయాలయ్యాయి. జగదాంబ సెంటర్లోని విమల ఫోటో స్టూడియో నుండి విమల ఫోటోగ్రాఫర్ దాస్యం ప్రవీణ్ కుమార్ తన బైక్ తో యూటర్న్ తీసుకునేందుకు యూటర్న్ సమీపంలో ఆగాడు. ఇది గమనించని ఇల్లందు మైనార్టీ హాస్టల్ వార్డెన్ జానిమియా తన టు వీలర్ బైక్ తో స్పీడ్ గా వచ్చి యూటర్న్ లో ఆగి ఉన్న టూవీలర్ ను ఢీకొనడంతో ఫోటోగ్రాఫర్ దాస్యం ప్రవీణ్ కుమార్ కింద పడిపోగా తన బైక్ మీద పడింది. నడవలేని స్థితిలో ఉన్న ప్రవీణ్ కుమార్ ను సహాయకులు మిత్రులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా ఎక్స్రే లేకపోవడంతో మానస ల్యాబ్ కు తరలించారు. అక్కడ తీసిన ఎక్సరేలో తుంటి ఎముక ఇరిగినట్లు ల్యాబ్ ఇంచార్జి తెలిపారు. బంధువులు హుటా హుటిన ఖమ్మం సృజన ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ తీసిన ఎక్సరేలో మేజర్ గా తుంటి ఎముక ఇరిగిందని శాస్త్ర చికిత్స చేసి స్టీల్ రాడును లేక ప్లేట్ను అమర్చాలని డాక్టర్లు తెలిపినట్లు ప్రవీణ్ కుమార్ బంధువులు పేర్కొన్నారు. రెండు నెలల వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ విషయమై ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణకు ఫోటోగ్రాఫర్ ప్రవీణ్ కుమార్ బంధువులు సమాచారాన్ని అందించారు.

# సింగరేణి భవన్‌లో మొక్కను నాటిన సీఎండీ ఎన్.బలరామ్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహెూత్సవం కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచు కోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. సోమవారం తన పుట్టిన పురస్కరించుకొని సింగరేణి భవన్ లో ఆయన మొక్కను నాటారు. సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యోగులు కూడా తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించడాన్ని యజ్ఞంగా స్వీకరించాలని కోరారు.

# సింగరేణి పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

## -సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర వాల్ పోస్టర్ విడుదల

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**

కేంద్ర ప్రభుత్వ బొగ్గు బ్లాకుల వేలానికి నిరసనగా సింగరేణి పరిరక్షణ కొరకు సిపిఎం రాష్ట్ర కమిటీ చేపట్టిన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. సింగరేణి పరిరక్షణ యాత్ర వాల్ పోస్టర్లను విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలం ప్రక్రియను చేపట్టిందని ఇప్పటికే రాష్ట్రంలో శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ లను వేలం వేశారని పూర్తిగా సింగరేణి నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి కుట్రలు చేస్తుందని ఆయన విమర్శించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణలో నాలుగు బొగ్గు బ్లాకులు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన గత ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదని ఆయన విమర్శించారు.

ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించిన బొగ్గు గనుల వేలం ప్రక్రియలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొనడం సరైనది కాదని ఆయన విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణి వేలం పట్ల తమ వైఖరి వివరించాలని సింగరేణి సంస్థను కాపాడడం కోసం సింగరేణి ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం మీద పోరాడాలని ఆయన సూచించారు. సింగరేణి సంస్థను ఏర్పాటు చేసిందే బొగ్గు బ్లాకుల తవ్వకాల కోసమని అలాంటి బొగ్గు బ్లాకుల ను సింగరేణికి కేటాయించకుండా కేంద్ర




ప్రభుత్వం తన కార్పొరేట్ భక్తిని చాటుకుంటోంది అని అన్నారు.సింగరేణి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా సిపిఎం నిర్వహిస్తున్న దేశభక్తిగీత పోరాటంలో అన్ని పక్షాలు కలిసి రావాలని జాతి సంపాదన కాపాడుకో వడానికి ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ నేపధ్యంలో సిపిఎం నిర్వహిస్తున్న బస్సు యాత్ర ఈనెల 29వ తేదీన ప్రారంభమై ఆగస్టు మూడో తేదీన జిల్లాకు వస్తుందని ఆగస్టు 5వ తేదీన ముగింపు సభ కొత్తగూడెంలో ఉంటుందని ఈ సభకు సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న, సందకూరి లక్ష్మి, నాయకులు విజయగిరి శ్రీనివాస్, జి రాజారావు, వై వెంకటేశ్వరరావు, రమేష్ బాబు, పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ వర్కర్స్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలి

## -అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన కొత్తగూడెం ఏరియా జిఎం

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**

సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేం రాజు కొత్తగూడెం ఏరియాలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ వర్క్ మెన్స్ ప్రమాద బీమా వర్తించుట కొరకు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ (విద్యానగర్ కాలనీ బ్రాంచ్) అధికారులతో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కాంట్రాక్ట్ వర్క్ మెన్స్ అందరికీ నెలసరి జీతం హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లో ఖాతా కలిగి ఉండేలా చూడాలని అలా బ్యాంకు ఖాతా కలిగి ఉన్న ప్రతి సింగరేణి కాంట్రాక్ట్ వర్క్ మెన్స్ కు రూ 30 లక్షలు ప్రమాద భీమా ప్రయోజనం అర్హత కలిగి ఉంటారని తెలియజేశారు. సింగరేణి కాంట్రాక్ట్ వర్క్ మెన్స్ కు అందించనున్న బీమా ప్రయోజనాలు ప్రమాదంలో ఒప్పంద కార్మికుడు మరణించిన పక్షంలో రూ. 20 లక్షల బీమా సొమ్ము అందజేత, అలాగే డెబిట్ కార్డుని నెలలో ఒక్కరోజు ఉపయోగించినట్లయితే రూ. 10 లక్షల అదనపు బీమా, శాశ్వత, పూర్తి ప్రమాద వైకల్యం సంభవిస్తే రూ. 20 లక్షల బీమా సదుపాయం కల్గజేస్తుందని తెలిపారు. అదేవిధంగా శాశ్వత, పాక్షిక ప్రమాద వైకల్యం సంభవిస్తే రూ.20 లక్షల బీమా చెల్లింపు, ఉద్యోగి ప్రమాదంలో చనిపోతే వారి పిల్లల చదువుల కోసం



రూ. 4 లక్షల ఆర్థిక సాయం, ఉద్యోగి అనారోగ్య కారణంతో ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకున్న పక్షంలో రోజుకు రూ 1,000 ల చొప్పున 15 రోజుల పాటు ఆర్థిక సాయం లేదా ఏడాదిలో గరిష్టంగా రూ 15 వేల సాయం చేస్తుందని సింగరేణి కాంట్రాక్ట్ వర్క్ మెన్స్ కు ఇస్తామని హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ అధికారులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎస్.ఓ.టు జిఎం జి.వి.కోటిరెడ్డి, డిజిఎం(పర్సనల్), బి.శివకేశవరావు, జీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీ రమేష్ మరియు హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ (విద్యానగర్ కాలనీ బ్రాంచ్) మేనేజర్, జి. ప్రదీప్, బ్రాంచ్ అకౌంట్ ఆఫీసర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# రిజర్వు ఫారెస్ట్ లో చెట్లను తొలగించి చదును చేస్తున్న ట్రాక్టర్ సీజ్

## -కేసు నమోదు చేసిన ఎఫ్ఆర్వో ప్రసాదరావు

**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్) -**

జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలోని వినోభ నగర్ బీట్, చీమలపాడు రిజర్వు ఫారెస్టులోని మొక్కలను తొలగించి చదును చేస్తున్న టీఎస్ 28 టిఏ 0648 నంబరు గల ట్రాక్టర్ ను ఎఫ్ఆర్వో జి ప్రసాదరావు సీజ్ చేశారు. ఎఫ్ఆర్వో ప్రసాదరావు వివరాలను వెల్లడించారు. వినోభ నగర్ గ్రామానికి చెందిన ఆంగోతు బాలక్రిష్ట అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన బాధావత్ సురేష్ కు చెందిన డోజర్ ట్రాక్టర్ ద్వారా రిజర్వు ఫారెస్ట్ లోని చెట్లను తొలగించి చదును చేస్తుండగా రేంజ్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. తనకు సమాచారం ఇవ్వడంతో ఘటన



స్థలానికి వెళ్లి ట్రాక్టర్ ను అటవీ కార్యాలయానికి తరలించి రిజర్వు ఫారెస్ట్ ను చదును చేయిస్తున్న ఆంగోతు బాలకృష్ణ,ట్రాక్టర్ యజమాని బాదావత్ సురేష్ పై కేసు నమోదు చేసారు. రైతులు రిజర్వు ఫారెస్ట్ భూముల్లోకి వెళ్లవద్దని, కొత్తగా పోడు చేయ వద్దని సూచించారు.అటవీ శాఖ నియమాలను పాటించాలని, అటవీ నియమాలను అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారులు సలీమ్, హనుమంతులు, మల్లయ్య, బీట్ అధికారులు రేఖ, రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు...

## సూర్య కథనానికి స్పందన





**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-**

సీజనల్ వ్యాధులు ప్రబలే వర్షాకాలంలో చర్ల మండలంలోని గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని సూర్య దినపత్రికలో "వైద్య శిబిరాలు సరే..... పారిశుధ్యం మాటేమిటి" అనే కథనానికి చర్ల మేజర్ గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. ఈఓ బదిలీ కావడంతో తాత్కాలికంగా ఈఓగా బాధ్యతలు చేపట్టిన తోకల సురేష్ నేతృత్వంలో సోమవారం ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు వీధులలో బ్లీచింగ్ చల్లించారు. మంగళవారం డ్రైనేజీల పూడికలను తీయిస్తామని, దోమలు వృద్ధి చెందకుండా డ్రైనేజీలలో, నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ వేయిస్తామని ఇన్చార్జి ఈఓ సురేష్ తెలిపారు. డ్రైనేజీలను ఇష్టారీతిన మూసివేసి నీటి నిల్వలు తయారు కావడానికి కారకులు కావద్దన్నారు. గృహాలలో ఉండే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ వారి చెత్త బండిలో వేయాలని సూచించారు. ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు ఆవాసంగా మారుతున్నాయని, ఖాళీ స్థలాల యజమానులు తక్షణమే తమ స్థలాలను బాగు చేసుకోవాలని సూచించారు. పారిశుధ్య పనులు నిర్వహించే పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు.కాగా చర్ల మండలంలోని మిగతా 25 గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు ఎప్పుడు మొదలు పెడతారోనని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఎమ్మెల్యే గారు... మా రోడ్డును పట్టించుకోండి

## - ఈ కారణ్యంలో మా అవస్థలు పట్టించుకునే నాథుడు లేడా....



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**

ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు మారాయి అయినా మా ఊరి స్థితిగతులు మాత్రం మారడం లేదు.. మైదాన ప్రాంతాలను చూసినంతగా మా గిరిజన గుడాలను ఎందుకు చూడడం లేదు... ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిన నాయకులు.. గెలవగానే మా ఊరు వైపు కన్నెత్తయిన చూడటం లేదు.. కీకారణ్యంలో నివసించడం మేము చేసిన నేరమా...మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం మారుమూల కీకారణ్యంలోని జంగాలపల్లి, మోట్లగూడెం, బర్లగూడెం లోని గిరిజన ప్రజలు... వర్షాకాలం వస్తే చాలు బురదలోనే నడవాల్సి వస్తున్నదని, అదే మైదాన ప్రాంతాల్లో ఉండే ప్రజలకు అడగగానే సౌకర్యాలు కల్పించే పాలకులు కీకారణ్యంలో నివసించే మా కు గ్రామాలకు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నిస్తున్నారు. టేకులపల్లి మండలానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న బర్లగూడెం పంచాయతీ జంగాలపల్లి, ముట్లగూడెం గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా వైద్యం విద్య రవాణా సౌకర్యాలు లేకపోవడంతో కాలినడకన సమీప గ్రామాలకు వెళ్ళవలసి వస్తున్నదని వారు ఆపోతున్నారు. మైదాన ప్రాంత ప్రజలకు ఒక న్యాయము, కీకారణ్యంలో నివసించే మాకు ఒక న్యాయమా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో అనేకమంది ఇండ్లు లేని పేదవారున్నప్పటికీ ప్రభుత్వం వారికి ఇండ్లు ఇవ్వడం లేదని, ఏదైనా జబ్బు చేస్తే మండల కేంద్రానికి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నామని వారు అంటున్నారు. కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గ్రామాలను పట్టించుకోవాలని కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 30 జూలై 2024

# తిరుమలయపాలెం మండల కేంద్రంలోప్రభుత్వ 100 పడకల ఆస్పత్రిని కొనసాగించాలి

**-అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ .... ధర్నా**

**-తిరుమలయపాలెం మండల కేంద్రం నుంచి ప్రభుత్వ ఆసుపత్రిని ఎందుకు తరలించాలనుకుంటున్నారు**

**-మంత్రిగారికి అఖిలపక్ష నాయకులు సూటి ప్రశ్న**

**-ఓ పక్క విశ్వ జ్వరాలతో పేద ప్రజలు వైద్యం అందక ప్రాణాలు కోల్పోతుంటే మీరు ఆసుపత్రిని ఎలా తరలిస్తారు**

**-మీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని మండల ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వకపోతే రాబోయే రోజుల్లో ప్రజా తీర్పుకు ఎవరైనా తలవంచక తప్పదు**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్నప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా ఉంచాలని, వైద్యశాల అభివృద్ధికి కేటాయించిన 26 కోట్ల నిధులను ఖర్చు చేసి అభివృద్ధి చేయాలని, సిబ్బంది మరియు డాక్టర్స్ నియామకాన్ని చేపట్టాలని, కూసుమంచికి తరలిస్తున్న సామాగ్రిని ఇక్కడే ఉంచాలని, మండల అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో భారీ ర్యాలీని ధర్నాలు నిర్వహించడం జరిగింది. స్థానిక ప్రభుత్వ వైద్యశాల నుంచి భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా అఖిలపక్ష పార్టీల నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, టిఆర్ఎస్ నాయకులు చావా వేణు, టిడిపి పార్లమెంటు అధ్యక్షులు కొండబాల కరుణాకర్, సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, బీఎస్పీ నాయకులకు కొమ్ము పూలే, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతరాల నాగభూషణం, వైఎస్ఆర్సిపి నాయకులు బాలాజీ, సిపిఐ మండల స్థాయి కార్యదర్శి చీమ రామకృష్ణ. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ తిరుమలాయపాలెం పార్టీల అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కొరకు గత ఆరు రోజులుగా రిలే నిరాహార దీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎదురుగా చేస్తున్న సంగతి తెలిసిందే సోమవారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో అధికారులు,ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని. దాదాపు 500 మంది ప్రజానీకంతో భారీ ర్యాలీని నిర్వహించి అనంతరం ధర్నా చేయడం జరిగింది గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తిరుమల పాలెం పిహెచ్సి ని 30 పడకల నుంచి 100 పడకలగా మార్చినట్లు వారి సందర్భంగా గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా మెడికల్ కళాశాల రావటంతో దానికి అనుబంధం గా తిరుమలయపాలెం ప్రాథమిక వైద్యశాలను అనుసంధానం చేసినట్లు, ఈపీహెచ్సీ అభివృద్ధికి 26 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వారి సందర్భంగా తెలియజేశారు. అలాగే డాక్టర్స్ ఇతర సిబ్బంది పోస్టింగులు కూడా పెంచినట్లు వారు అన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈపీఎఫ్సీ ని డెవలప్ చేయకుండా ఇక్కడికి వచ్చిన నిధులు ఫర్నిచర్ ని కూసుమంచి తరలిస్తున్నట్లు వారు ఆరోపించారు. అలాగే ఆన్లైన్లో ఈపీహెచ్సీ వివరాలుఆన్లైన్ కనపడలేదని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ఇక్కడకు వచ్చి నిధులు ఇక్కడే ఖర్చు పెట్టి ఈ తిరుమలయపాలెం ప్రభుత్వ వైద్యశాలను 100 పడక హాస్పిటల్ గా చేయాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. వచ్చిన 26 కోట్ల నిధులను ఇక్కడే కేటాయించి అభివృద్ధి చేయాలని వారు అన్నారు. ఆన్లైన్లో కూడా ఈ ప్రభుత్వ వైద్యశాల కనపడాలని వాళ్ళు సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. శ్రీనివాస్ రెడ్డి కనుసందులోనే ఈ పని జరుగుతున్నట్లుగా వాళ్ళ ఆరోపించారు.








మాయమాటలతో ప్రజల్ని మోసం చేయలేరని , ఈ హాస్పిటల్ కి ఇబ్బంది జరిగితే సహించేయలేదని,శ్రీనివాస్ రెడ్డి మండలంలో తిరగని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. హాస్పిటల్ ఇక్కడే కొనసాగించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, కొమ్ము శ్రీను, టిఆర్ఎస్ నాయకులు చావా వేణు, సిపిఎంఎల్ జిల్లా కార్యదర్శి మండల రాజేంద్ర ప్రసాద్, టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు కొండపాల కరుణాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం,బిఎస్పి జిల్లా నాయకులు కొమ్ము పుల్లయ్య పాల్గొన్నారు.

## సఖి జాతీయ మహిళా మండలి ఖమ్మంలో ఒక నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం

**- పదివేల రూపాయలు సహాయం**



**ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్ :-**

సఖి జాతీయ మహిళా మండలి 52వ డివిజన్లో నివాసముంటున్న కర్లపూడి గురువమ్మ అకాల మరణం చెందినారు. వారి కుమార్తెలు భూలక్ష్మి, పద్మ, సీతమ్మ ఉన్నారు. వారు నిరుపేదలు. వారికి కుమారులు లేరు 52వ డివిజన్ కు చెందిన మన నేషనల్ జాయింట్ సెక్రెటరీ సీతక్క ఈ సమస్యను సఖీ జాతీయ మహిళా మండలి దృష్టికి తీసుకురావడం జరిగినది. సఖిజాతీయ మహిళా మండలి వారికి ఈరోజు 50 కేజీల బియ్యంతో పాటు కర్మకాండలకు అయ్యేఖర్చును మొత్తం సఖి జాతీయ మహిళా మండలి భరిస్తుందని పౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు. ఇటీవల కాలంలో సఖిజాతీయ మహిళా మండలి ఖమ్మంలో 55 కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేసిందని తెలియజేశారు. సఖి జాతీయ మహిళా మండలి దేశంలో 500 కు పైబడి సేవా కార్యక్రమాలు చేసినదని, భవిష్యత్తులో ఇంకా సేవా కార్యక్రమాలు చేస్తుందని నరాల సత్య నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య , నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిక గౌరీ , నేషనల్ జాయింట్ సెక్రటరీ నున్న కృష్ణ ప్రియా, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావ శాంతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పుచ్చకాయల ప్రమీల , డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల శాంతి , నేషనల్ కమిటీ మెంబర్ సిహెచ్ నాగమణి , ధనలక్ష్మి , శీలం మంగమ్మ , దాసు వినోద , బాణాల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ విత్తన వ్యాపారిఅకాల మృతి

**-ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ విత్తనాల వ్యాపారి జడల శ్రీనివాస్ గౌడ్ అకాల మృతి... శోకసంద్రంలో కుటుంబ సభ్యులు**

**-అనతి కాలంలో వ్యాపారంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న భార్గవి సీడ్స్ యజమాని జడల శ్రీనివాస్ గౌడ్**

**-మంచితనానికి మారుపేరు నిజాయితీకి నిలువెత్తు రూపం నిజాయితీగా వ్యాపారం చేసిన వ్యక్తి**

**-ఎంతోమందికి ఉపాధి కల్పించి ఎందరినో ప్రయోజకులుగా తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన జడల శ్రీనివాస్ గౌడ్ ఖమ్మం పట్టణంలోని భాగ్యవి సీడ్స్ అనే షాప్ ద్వారా విత్తనాల వ్యాపారాన్ని ప్రారంభించి నిజమైన నమ్మకమైన విశ్వాసమైన వ్యాపారాన్ని చేసి ఖమ్మం జిల్లా ప్రజలకు ఎంతో సేవ చేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి ఆదివారం రాత్రి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు ఆయన లేని లోటు వారి కుటుంబానికి ఎవరు తీర్చలేరు జడల శ్రీనివాస్ గౌడ్ కు భార్య , కూతురు కుమారుడు ఉన్నారు ఆయన మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం ఎవరి తరం కాలేదు భార్గవి సీడ్స్ అధినేత శ్రీనివాస్ గౌడ్ మరణ వార్త విని ఖమ్మం జిల్లా వ్యాపార సామ్రాజ్యం ఒక్కసారిగా నివ్వేరాపోయింది నిత్యం మాతో కలుపుగోడుగా మాట్లాడేవాడు ఎవరికి ఆపద ఉందన్న అందరికంటే ముందు నిలబడే వ్యక్తి అలాంటి వ్యక్తి మరణ వార్త విని ఒక్కసారిగా ఖమ్మం జిల్లా విత్తనాల వ్యాపారులు మొత్తం ఆశ్చర్యానికి గురి అయ్యారు ఆయన మరణ వార్త తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ





జడల శ్రీనివాస్ భౌతికకాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచి మనో ధైర్యం కల్పించి శ్రీనివాస్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు ఆయన అంతిమ యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైరాలో పడక వేసిన పారిశుధ్యం

-కమీషనర్, చైర్మన్‌కు నెల నెల వేతనం

-పారిశుధ్య కార్మికులకు ఆరు నెలల అయిన వేతనాలు ఇవ్వరు

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



వైరా టౌన్ సూర్య న్యూస్ :-

స్థానిక మున్సిపాలిటీ లో పారిశుద్ధ్యం పడక వేసి ప్రధాన రహదారులు పై మురుగు నీరు ప్రవహించిన అధికారులు స్పందించడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా సిపిఎం కార్యాలయం లో జరిగిన సుందరయ్య నగర్ శాఖ సభ్యులు సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు ఆరు నెలల అయిన వేతనాలు రాక ఉత్సాహం గా పనిచేయడం లేదు, పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించే ఏడు, ఎనిమిది వేల రూపాయలు కూడా నెలనెలా ఇవ్వకపోతే కార్మికులు కుటుంబాల జీవన పరిస్థితి దాయనీయం అన్నారు. మున్సిపాలిటీ లో పారిశుద్ధ్య కార్మికులు ఎందరు ఆ పని లో ఉండే సంఖ్య ఎంత కూడా స్పష్టత లేదని అన్నారు. వైరా లో ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల ఎదురు గా ఖమ్మం రాజమండ్రి జాతీయ రహదారి పై మురుగు నీరు ప్రవహించిన అధికారులు స్పందించడం లేదని అన్నారు అదే రహదారిపై రాష్ట్ర మంత్రులు ప్రయాణం చేస్తున్నారు అని అన్నారు.ఖాళీ స్థలాల్లో చెట్లు తొలిగించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు, చెత్త అడ్డుపడి వర్షం నీరు ఇండ్లలో కి వస్తుంది అని అన్నారు, పారిశుధ్య కార్మికులకు అవసరమైన చేతి గ్లౌసులు, బూట్లు, డ్రస్,ఇతర మేటిరల్ అందించి పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేసి పారిశుద్ధ్యం పై కమీషనర్ చైర్మన్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు సమత, శాఖ కార్యదర్శులు మందడపు రామారావు, గుడిమెట్ల మోహన్ రావు,తోట కృష్ణవేణి, కురుగుంట్ల శ్రీనివాసరావు,మల్లెంపాటి ప్రసాద్, రుద్రాక్షల నరిసింహాచారి, వడ్లమూడి మధు, కంసాని మల్లికంబా,వేదగిరి కళావతి,మాదినేని రజినీ, పారుపల్లి చంద్రశేఖర్ , సందీప్ ,నరిసింహరావుతదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మొబైల్ కారు వాషింగ్ యూనిట్ ప్రారంభం

-మీ ఇంటి వద్దకే వచ్చి కారు,బైక్ వాషింగ్ చేస్తాం:-వెట్ వీల్స్ డోర్ స్టెప్ యూనిట్ సభ్యులు




ఖమ్మం:- సూర్య న్యూస్ :-

స్థానిక పట్టణంలో గల గొల్లగూడెం రోడ్డు నందు కాకతీయ స్కూల్ ఎదురుగా లకారం డాబా ప్రక్క రోడ్ లో మొబైల్ కార్ మరియు బైక్ వాటర్ సర్వీసింగ్ యూనిట్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అతి తక్కువ ధరకే మీ ఇంటి వద్దకే వచ్చి మీ కారు లేదా బైకు లను వాటర్ సర్వీసింగ్ చేస్తామని అన్నారు.ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మా సర్వీస్ లు - ఎక్సటీరియర్ కార్ వాష్, ఫుల్ బాడీ కార్ వాష్, కార్ వాష్ మరియు పోలిషింగ్, కార్ డీప్ క్లీనింగ్,బైక్ ఫోమ్ వాష్ మొదలగు సౌకర్యాల కొరకు సంప్రదించండి : 6300948449.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఠాగూర్ గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం

-ఉపాధ్యాయులు మహమ్మద్ సలీం



మధిర సూర్య రూరల్ అండ్ టౌన్ అర్బన్:-

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి సోమేశ్వర శర్మ హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు మధిర ఠాగూర్ గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన మహమ్మద్ సలీం కు ముందుగా మెమొంట్ అందజేసి అనంతరం వారిని శాలువాతో ఘనంగా సత్కరించినారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సలీం గారికి తమ పాఠశాల తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసినారు

# యువజన సమస్యల పై సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం (DYFI)

- అర్హులైన ప్రతి ఒక్కరికీ నిరుద్యోగ భృతి ఇవ్వాలి

-విజయవంతంగా ముగించిన డివైఎఫ్ఐ త్రీ టౌన్ మహాసభలు

-17 మందితో డివైఎఫ్ఐ త్రీ టౌన్ నూతన కమిటీ ఎన్నిక




ఖమ్మం సూర్య న్యూస్ :-

ఖమ్మం త్రీ టౌన్/ యువజన సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించే దానికోసం ప్రత్యేక ప్రాణాలికలు రూపొందిస్తున్నట్లు డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ తెలిపారు. స్థానిక ఖమ్మం త్రీ టౌన్ గుమస్తాల సంఘ భవనంలో జరుగుతున్న డివైఎఫ్ఐ త్రీ టౌన్ మహాసభలను ముగింపు సభలో పాల్గొన్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ దేశంలో యువజనలు ,అనేక సమస్యలు ఉద్యోగాలు లేక ఉపాధి లేక సరైన వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ప్రభుత్వాలు యువజనలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ డివైఎఫ్ఐ త్రీ టౌన్ 17 మందితో నూతన కమిటీ ని ప్రకటించారు. త్రీ టౌన్ నూతన అధ్యక్షుడిగా యర్రా సాయి కుమార్ ,ప్రధాన కార్యదర్శి శీలం వీరబాబు తో పాటు ఉపాధ్యక్షులుగా యర్రా జ్ఞానేష్ దాసరి గణేష్ ,బోళ్ల సాయి, శ్రీకాంత్, సాయి రవితో పాటు పదిమందిని కమిటీ సభ్యులుగా ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన త్రీ టౌన్ అధ్యక్ష ,కార్యదర్శులు యర్రా సాయికుమార్ ,శీలం వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు కి నోటిఫికేషన్ ఇవ్వాలని అదేవిధంగా అర్హులైన నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి ఇవ్వాలని ,స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ,త్రీ టౌన్ కేంద్రంగా మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని, స్థానిక పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకే ఉద్యోగాలు ఇవ్వాలని ,గంజాయి డ్రగ్స్ ను నిర్మించాలని ఈ సమస్యల పై మహాసభల్లో ప్రత్యేక తీర్మానం చేశామని ఈ తీర్మానాలను ప్రభుత్వం ఆమోదించి తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. ఈ ముగింపు సభలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సారంగి పాపారావు, యర్రా నగేష్, నాయకులు పవన్, రాజు ,కార్తీక్, సంజయ్, దావీద్, తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు

డివైఎఫ్ఐ ఖమ్మం త్రీ టౌన్ కమిటీ

# శతాధిక వృద్ధురాలు మృతి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

శతాదిక వృద్దురాలు కన్ను ముశారు. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన చీపి కౌసల్య (105) సోమవారం వయో భారంతో మృతి చెందారు. పలువురు ఆమె మృతికి సంతాపం తెలిపారు.

# ఘనంగా ఐఆర్ఎస్ జీవన్‌లాల్ పుట్టిన రోజు వేడుక..

-రక్తదానం చేసిన అభిమానులు..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి జూలై 29)ఇన్‌కం ట్యాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్ పుట్టిన రోజును జీవన్‌లాల్ యువసేన రాష్ట్ర నాయకులు అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో సోమవారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. నిరంతరం ప్రజా సేవ లో నిమగ్నం అయ్యే జీవన్‌లాల్ ఎందరో అభిమానులను కల్గి ఉన్నారు.ఆయన పుట్టిన రోజు వేడుకను కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి సంబురాన్ని జరిపారు. తలసేవియా వ్యాధి బాధితుల అవసరం కోసం జీవన్‌లాల్ యువసేన కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో జీవన్‌లాల్ యువసేన నాయకులు అజ్మీర వీరన్న, మూడ్ మోహన్,బత్తుల శ్రీనివాస్, వాంకుడోత్ నరేష్, భూక్యా రాంకిషోర్, గుగుంత్ హారు, బాంత్ మంగీలాల్, భూక్యా రాంకీ, వాంకుడోత్ కరణ్‌సింగ్, బానోత్ హనుమా, పప్పుల నిర్మల ,భూక్యా చాందిని,అంగోత్ మత్రు,బానోత్ వీరన్న(చక్రం),సింగర్ నాగేంద్ర బాబు,వాంకుడోత్ విజయ, దారావత్ హీరాలాల్,అంగోత్ కుమార్, జగన్, తక్కెళ్లపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి

## -ఇఫ్టూ జిల్లా కార్యదర్శి. జి.రామయ్య






**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి జీ.రామయ్య డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం (నాల్గోవ) మహాసభ పగిడికత్తుల సాలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ...సంక్షేమ బోర్డుల ద్వారా కార్మికుల కు మెరుగైన సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. మోడీ కార్పోరేట్ శక్తులకు రెడ్ కార్పెట పరిచారని అన్నారు. కార్మికుల ను మాత్రం పట్టించుకోవటం లేదని అన్నారు.29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లకు మార్చి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేస్తున్నారని అన్నారు.కార్మిక హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షుడు గా యాకోబ్ ప్రదాన కార్యదర్శి గా పిచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా దాసరి వంశీ కోశాధికారిగా.ఎన్. శ్రీనివాస్,చెట్టు శ్రీను లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ వారి డివిజన్ కార్యదర్శి బందేల వెంకయ్య,పగిడికత్తుల రామదాసు, పుల్లయ్య ,వెంకన్న లెనిన్,రాజపుత్ర జనార్దన్ సింగ్,లక్కం మంగయ్య,చిర్ర బిక్షం,కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ సిద్ధం

## -గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ స్థానం పదిలం...గెలుపు తథ్యం

## -కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చులకూరి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ సిద్ధం అని పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చులకూరి నాగరాజు వెల్లడించారు.తన సొంత గ్రామంలో ఆదివారం సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త ఎదురు చూస్తున్నాడని వెల్లడించారు.గ్రామాల్లో వృద్ధుల నుంచి యువకుల వరకు కాంగ్రెస్ పార్టీ ఎవరిని నిలబెట్టినా గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జిల్లాలోని ముగ్గురు మంత్రుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టంగా ఉందన్నారు.గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని చెప్పారు.గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

# మానవ అక్రమ రవాణా హేయమైన చర్య

## -అందరం కలిసి కట్టుగా అక్రమ రవాణాను నిర్మూలిద్దాం

## -గోడ పత్రికను ఆవిష్కరించిన అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ( జూలై 30) యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడీ) సంస్థ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ పత్రికను అడిషనల్ డీసీపీ శ్రీ నరేష్ కుమార్ తన చాంబర్ లో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమానవ అక్రమ రవాణాపై అవగాహన పెంచడానికి ,అక్రమ రవాణా బాధితుల హక్కులను ప్రోత్సహించడానికి రక్షించడానికి ప్రతి సంవత్సరం జూలై 30న నిర్వహించబడుతుందని తెలిపారుమానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వం దోపిడీని నిర్మూలిస్తూ ఒకే సమస్యపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ, వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం యునైటెడ్ స్టేట్స్ జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహించడం ప్రజలకు అవగాహన కల్పించడం అత్యవసర సమయాల్లో వినియోగించాల్సిన ఫోన్ నెంబర్లు డయల్ 100 , 1098, 112 లేదా 87126 56858 అను నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు.వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా స్థాపించబడిందని, 2014లో మొదటిసారిగా నిర్వహించబడిందని అన్నారు. మానవ అక్రమ రవాణా అనేది అత్యంత హేయమైన చర్య అని దీనిని అందరం కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.అక్రమ రవాణా దారుల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని ఎవరు ఎవరిని ఎక్కడ అక్రమ రవాణా చేస్తారో మనకు తెలిసే అవకాశం లేదని కేవలం అవగాహన ద్వారా మాత్రమే మనం జాగ్రత్త కలిగి ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ ఇంచార్జ్ సిఐ బాలాజీ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు కోఆర్డినేటర్స్ శ్రీనివాస్ రాజేష్ ఏ హెచ్ టి యు బాధ్యులు నరసింహారావు కుటుంబరావు పాల్గొన్నారు.

# యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024-25 ప్రవేశ పరీక్షకు దరఖాస్తు

## -చేసుకోవడానికి జూలై 31 చివరి తేది

## -డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024-25 ప్రిలిమినరీ,మెయిన్స్ కు సన్నద్ధమయ్యే ఎస్సి,ఎస్టీ,బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు ఉచిత శిక్షణ కొరకు ఈ నెల 31 తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎ.నరసింహ రెడ్డి తెలిపినట్లు డిప్యూటీ డైరెక్టర్ అండ్ టి.జీ ఎస్సి స్టడీ సర్కిల్ సెక్రెటరీ,హానరరీ డైరెక్టర్ సి.హెచ్ వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు. http://tsstudycircle.co.in TGSC హాల్ టిక్కెట్ లను ఆగష్టు 7 నుండి వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఆగష్టు 11న జరిగే ప్రవేశ పరీక్ష అనంతరం మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పించి ఉచిత శిక్షణ, ఉచిత వసతి, భోజనంతో పాటు 10 నెలల ఉచిత శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు..ఇతర సమాచారం కొరకు TGSC Study Circle, Hyderabad వారిని 040-23546552, 8121626423, హానరరీ డైరెక్టర్ 9848494290 నెంబరు ను సంప్రదించాలని తెలిపారు.

# రైతు భీమాను వినియోగించుకోండి.....

## -కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు...

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



మండలం పరిధిలో ఉన్న ప్రతి రైతు పట్టాదారు పాసు పుస్తకాలు కలిగి ఉండి రైతు బీమా కు దరఖాస్తు చేసుకొని వారు ఉంటే రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల గోవిందరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమి ఉండి పట్టాదారు పాస్ పుస్తకం ఉన్న రైతులకు ఏదైనా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే మీ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని కుటుంబాన్ని ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు బీమా ఇన్సూరెన్స్ అందిస్తుందని దీంతో వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో రైతు బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీనిని అర్హత కలిగిన ప్రతి రైతు ఆగస్టు నెల 4 లోపు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారు పట్టాదారు పాస్ పుస్తకం ఉండి కూడా రైతు బీమా కి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే వారందరూ అర్హులేనని తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామన్నారు

# పొలంబాట పట్టిన విద్యుత్ శాఖాధికారులు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ 29 :**



మండల పరిధి గోపాలదేవబోయిన పల్లి గ్రామంలో సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విద్యుత్ వినియోగం పై అవగాహన ,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించటం జరిగినది. విద్యుత్ సంబంధిత సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మోటర్లకు కెపాసిటర్ లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ మోటారు తీసుకునే కరెంట్ తగ్గటం తో పాటు, ఇతర ప్రయోజనాలను ప్రత్యక్షముగా రైతులకు వివరించటం జరిగినది. ఈ కార్యక్రమములో డివిజనల్ ఇంజనీర్ సత్తుపల్లి ఎల్ రాములు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ యం యాదగిరి, అసిస్టెంట్ ఇంజనీర్ వి గణేష్, విద్యుత్ సిబ్బంది, రైతులు శీలం సత్యనారాయణ రెడ్డి, నర్సిరెడ్డి, అజ్మీరా రామకృష్ణ పాల్గొన్నారు.